సాక్షి
అన్నమయ్య జిల్లా
మంగళవారం । 24 । సెప్టెంబర్ । 2024



ఈ క్రాప్ వందశాతం
రైతులకు పథకాలు, రాయితీలు అందాలంటే ఈ-క్రాప్, ఈ-కేవైసీల నమోదు తప్పనిసరి. జిల్లాలో ఈ- క్రాప్ నమోదు వంద శాతం పూర్తయింది. -8లో



తిరుమల లడ్డూను రాజకీయం చేయడం దారుణం
తిరుమల లడ్డూపై రాజకీయం చేయడం తగదని పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. -8లో

మదనపల్లె : టమాటా ధరలు (10 కిలోలు)

	కనిష్టం	గరిష్టం
మొదటిరకం	రూ.440	రూ.516
రెండోరకం	రూ.340	రూ.436

మార్కెట్‌కు వచ్చిన మొత్తం సరుకు : 117 మెట్రిక్ టన్నులు



న్యూస్‌రీల్

వైభవంగా పల్లకీసేవ



పల్లకీలో ఊరేగుతున్న శ్రీభద్రకాళీ సమేతుడు

రాయచోటి టౌన్: శ్రీభద్రకాళీ సమేత వీరభద్ర స్వామి ఆలయంలో సోమవారం పల్లకీ ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.ఉత్స వమూర్తులను సర్వాంగ సుందరం గా అలంక రించి విశేష పూజలు నిర్వహించారు. అనం తరం పల్లకీలో కొలువుదీర్చారు. ఆలయ మాఢ వీధుల్లో, ఆలయ ప్రాంగణంలో ఊరేగించారు. ఆలయ ఈవో డీవీ రమణారెడ్డి ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు కార్యక్రమం నిర్వహించా రు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం
రాయచోటి టౌన్: రాయచోటిలోని జిల్లా ప్రాజెక్టు ఆఫీస్, సమగ్ర శిక్ష, గర్ల్ చైల్డ్ డెవలప్ మెంట్ ఆఫీసర్‌గా పని చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తునట్లు జిల్లా విద్యాశాఖాధికారి శివ ప్రకాష్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. మహిళా అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. వీరు జిల్లాలోని ప్రభుత్వ/ జిల్లా పరిషత్/ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో మహిళా స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తూ ఉండా లన్నారు. వయస్సు 55 సంవత్సరాలు దాటి ఉం డరాదని చెప్పారు. సబ్జెక్టులో పీజీ డిగ్రీ కలిగి ఉం డాలి. స్కూల్ అసిస్టెంట్‌గా కనీసం 8 సంవత్స రాలు పని చేసి ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి. అర్హత కలిగిన వారు ఈనెల 24 నుం చి 28వ తేదీలోగా జిల్లా ప్రాజెక్టు ఆఫీసర్, సమగ్ర శిక్ష, రాయచోటిలోని కార్యాలయంలో దరఖాస్తు చేసుకోలని ఆయన కోరారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత



ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు

రాయచోటి: ప్రజల సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని జిల్లా ఎస్పీ విద్యా సాగర్ నాయుడు అన్నారు. సోమవారం అన్న మయ్య జిల్లా రాయచోటి పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి వినతు లను స్వీకరించారు. ఫిర్యాదులు అందజేసిన ప్రజలతో మాట్లాడారు. అనంతరం ఆయా ప్రాంత పోలీసు అధికారులతో టెలీకాన్ఫరెన్స్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి సమ స్యలను సత్వరమే పరిష్కరంచాలని ఆదేశిం చారు. జిల్లా నలుమూలల నుంచి 75 మంది ఎస్పీని కలిసి వినతులను అందజేశారు.

జయచంద్రారెడ్డిపై ఫిర్యాదు
బి.కొత్తకోట: ఎన్నికల్లో ఓటమిపాలైన టీడీపీ అభ్యర్థి జయచంద్రారెడ్డిపై ఆ పార్టీ సీనియర్ నేతలు, మండల కన్వీనర్లు బూత్ ఇన్‌చార్జ్‌లు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సోమవారం జలవనరులశాఖ మం త్రి నిమ్మల రామానాయుడుకు లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. హార్సిలీహిల్స్ నుంచి హంద్రీ-నీవా కాలువ పరిశీలన కు వెళ్తున్న ఆయన్ను కాం డ్లమడుగు వద్ద మంత్రిని కలిశారు. మండల కన్వీ నర్లు నారాయణస్వామిరెడ్డి, పాలగిరి సిద్దా, బిల్డర్ రమణ తదితరులు పార్టీ క్యాడర్‌ను పట్టిం చుకోవడం లేదని, కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తున్నారని వివరించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ క్యాడర్ పని చేసే పరిస్థితులు లేవని వివరించారు.

టెర్రకోటలో కొత్త డిజైన్లపై ప్రత్యేక శిక్షణ



అంగళ్లు సీఎఫ్‌సీలో శిక్షణ ఇస్తున్న సుగుణ రాజు

కురబలకోట: టెర్రకోట కుం డలు,బొమ్మల తయారీపై అం గళ్లు సీఎఫ్‌సీ సెం టర్‌లో శిక్షణ ఇస్తున్నారు. వివిధ ప్రాంతాల హస్త కళాకా రులు తర్ఫీదు పొందుతు న్నారు. హైదరా బాద్‌లోని నేష నల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ (నిఫ్ట్), టెక్స్‌టైల్ డిజైనర్, బెస్ట్ క్రియేటివ్ అవార్డు గ్రహీత శావ బాపట్ల సుగుణ రాజు వీరికి హ్యాండీక్రాఫ్ట్స్ ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తు న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు ఇక్కడి కళాకారులు వివిధ రకాల బొమ్మలు, కుండలు తయారు చేశారన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌ను దృష్టిలో ఉంచుకుని ఇక నుంచి దేశ విదేశాల్లో డిమాండు ఉన్న డిజై న్లపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. 30 మందికి 25 రోజుల పాటు టెర్రకోట బొమ్మల తయా రీపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కొత్త డిజై న్లపై ప్రత్యేక శిక్షణ తీసుకోవడం ఆనందంగా ఉందని హస్తకళాకారులు తెలిపారు.



నర్సరీల్లో రాణింపు

ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళ.. ఇప్పుడు అన్ని రంగాల్లో రాణిస్తోంది. రంగం ఏది అయితేనేమి అన్నింటా తనదైన ముద్ర వేస్తోంది. మహిళలు ఏది నేర్చుకున్నా పూర్తి ఏకాగ్ర తతో నేర్చుకుంటారు. నర్సరీల నిర్వహణలో పురుషుడితో సమానంగా రాణిస్తూ.. ఉపాధి పొందుతూ..ఆర్థిక స్వావలంబన దిశగా అడు గులు వేస్తూ.. ఆదర్శంగా నిలుస్తున్నారు.

- నర్సరీల నిర్వహణలో రాణిస్తున్న అతివలు
- 14వేల మంది మహిళలకు జీవనోపాధి



గుర్రంకొండలోని నర్సరీ

గుర్రంకొండ: పదిహేను సంవత్సరాల క్రితం నర్స రీల నిర్వహణ కేవలం పురుషులు మాత్రమే చేసే వారు. ప్రస్తుతం నర్సరీల్లో మహిళలు కూలీలుగా, నిర్వహకులుగా రాణిస్తున్నారు. తమకు తామే సాటిగా నిలుస్తున్నారు. జిల్లాలోని ఆరు నియోజకవ ర్గాల పరిధిలో మొత్తం 3418 నర్సరీలు నిర్వహిస్తుం డగా 14 వేల మంది మహిళలు, 5వేల కుటుంబా లకు పైగా వీటి ద్వారా జీవనోఉపాధి పొందుతు న్నారు. ఇందులో ఎక్కువ భాగం మహిళలే ఉండడం గమనార్హం. సీజన్ల వారీగా రైతులకు అవసరమైన పంటల నారును నర్సరీలు అందిస్తుంటాయి. నారు కావాల్సిన వారు కొద్దిరోజులు ముందుగానే నర్సరీ యజమానులకు అడ్వాన్స్ చెల్లిస్తుంటారు. కొన్ని నర్సరీల్లో రైతుల డిమాండ్ మేరకు కాకుండా సొం తంగా నారును పెంచుతుంటారు. ఇలాంటి వాటిలో సంవత్సరం పొడవునా పనులు ఉంటాయి.

నియోజకవర్గం పేరు	నర్సరీలు
పీలేరు	665
మదనపల్లె	625
తంబళ్లపల్లె	645
రాయచోటి	568
రాజంపేట	463
రైల్వేకోడూరు	452
మొత్తం	3418

ముఖ్యంగా మహిళలకు జీవనోపాధి లభిస్తోంది.

పురుషులతో పాటు రాణిస్తున్న మహిళలు: నర్సరీ పనుల్లో మహిళలు పురుషులతోపాటు సమా నంగా రాణిస్తున్నారు. రైతులు నారును పొలాల్లో నాటేసిన తర్వాత ఖాళీ ట్రేలను వీరు సేకరిస్తారు. ఒక్కో ట్రేలో వంద విత్తనాల వరకు నాట వచ్చు. ఖాళీ ట్రేలలో తగిన మేరకు రసాయనిక ఎరువులు వేస్తారు. తర్వాత ఒక్కో దాంట్లో ఒక్కో విత్తనం కొం త సమయంపాటు ఆరబెడతారు. రసాయనిక ఎరు వులు ఎంత మోతాదు మేరకు వేయాలో మహిళలు ముందుగా అవగాహన కలిగి ఉంటారు. ఎక్కువ మోతాదులో రసాయనిక ఎరువులు వినియోగిస్తే విత్తనాలు మొలకెత్తే అవకాశముండదు. తగిన సమ యంలో మెలకువలు పాటిస్తూ ఈరంగంలో విశేషం గా రాణిస్తున్నారు.నర్సరీల్లో విత్తనాలు నాటి ఉం చిన ట్రేలకు ప్రతిరోజు తగిన మోతాదులో నీరు పోయడం, పెరిగే మొక్కలకు ఎటువంటి చీడపీ డలు,పురుగులు ఆశించకుండా అప్పుడప్పుడు తగి నంత మేరకు పురుగుల మందులు పిచికారీ చేయ డంలో మహిళలు మంచి నేర్పరులు. పలు నర్సరీల్లో అన్ని పనులను మహిళలే చేస్తుంటారు.

ఆర్థిక స్వావలంబన



నర్సరీ పనుల్లో నిమగ్నమైన మహిళలు

నర్సరీల నిర్వహణతో ఎంతో మంది మహి ళలు ఆర్థికస్వావలంబన సాధిస్తున్నారు. చదు వులు లేక పోయినా ఇతరులపై ఆధార పడి జీవించకుండా నర్సరీలతో ఆర్థికంగా అభివద్ధి చెందుతున్నారు. కొందరు మహిళలు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తున్నారు. పిల్లల భవిష్యత్తు, ఆర్థిక స్వావలంబన సాధిం చాలనే ఉద్దేశంతో అతివలు నర్సరీ పనులను ఎంచుకొంటున్నారు. నర్సరీల స్థాయిని బట్టి ఒక్కో మహిళ రోజుకు రూ.350 నుంచి రూ. 400 వరకు సంపాదిస్తుంటారు. పురుషులతో పాటు సమానంగా రాణించడం, పురుషులకు ఎక్కువ వేతానాలు చెల్లించాల్సి ఉండడంతో నర్సరీ యజమానులు మహిళల వైపే మొగ్గు చూపిస్తున్నారు. పలువురు మహిళలు వ్యవసా యపనుల కంటే నర్సరీ పనులవైపే మొగ్గు చూపిస్తుండడం గమనార్హం.

- నర్సరీల్లో పని చేసే మహిళా కూలీలే కాకుం డా వీటి నిర్వహణకు కొందరిని నిర్వాహకులు ఏర్పాటు చేసుకుంటారు. వీరు అక్కడే ఉండి నర్సరీని చూసుకున్నందుకు నెలకు రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు చెల్లిస్తున్నారు. వీరు నివాసం ఉండడానికి ప్రత్యేకంగా గదులు, ఇళ్లు ఏర్పాటు చేసుకుంటారు.జిల్లాలో సుమారు 3 వేల కుటుంబాల వారు నర్సరీల్లో నివాసముం టూ జీవనోపాధి పొందుతున్నారు.

రూ.400 కూలీ ఇస్తారు



ప్రతిరోజు నర్సరీలో కూలీ పనులకు వెళ్తుంటాను. ఉదయం నుంచి సాయంకాలం వరకు పనిచేస్తాం. ప్రతిరోజు రూ.400 ఇస్తారు. నెల పొడవునా ఏదో ఒక పని ఉంటుంది. కూలీ డబ్బులతో కుటుంబాన్ని పోషించుకొంటు న్నాను. నర్సరీలతో ఉపాధి దొరుకుతోంది. జీవితం సాఫీగా సాగిపో తోంది.

-శాంతమ్మ, కుమ్మరపల్లె

నారు పెంపకం పనులు చూస్తుంటాం



నర్సరీ నిర్వహణ పనులు మేమే స్వయంగా చూసుకుంటాం. నిర్వాహకులు మాకు ఇళ్లు ఇచ్చారు. నేను, నా భర్త కలిసి పనులు చేస్తుంటాం. పిల్లలు బయట చదువుకొంటున్నారు. నారు మొక్కలకు ప్రతిరోజు నీరు పెట్టడంతోపాటు వాటి పెంపకం పనులు చూస్తుం టాం. ప్రతినెలా మాకు రూ. 15 వేలు జీతం ఇస్తుంటారు. కుటుంబం సాఫీగా సాగి పోతోంది.

- లక్ష్మీదేవి, నర్సరీ నిర్వాహకురాలు, మంద్యంవారిపల్లె

వైఎస్సార్ జిల్లాలో రైల్వే ప్రాజెక్టుకు భూసేకరణ
సాక్షి, న్యూఢిల్లీ: వైఎస్సార్ కడప జిల్లాలోని మంటపంపల్లె - ఒంటిమిట్ట మధ్య రోడ్ ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ రెండు స్టేషన్ల మధ్య కి.మీ. 233/9-11 వద్ద లెవల్ క్రాసింగ్ నంబర్. 117కి బదులుగా రోడ్డు ఓవర్ బ్రిడ్జిని నిర్మిం చాలని కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసింది. ఈ ప్రత్యేక రైల్వే ప్రాజెక్టు నిర్మాణం కోసం కావా ల్సిన భూసేకరణ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం కేంద్ర రైల్వేశాఖ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది.

చోరీల కట్టడికి ప్రత్యేక బృందాలు



మాట్లాడుతున్న రాయలసీమ డీఐజీ కోయ ప్రవీణ్

పులివెందుల రూరల్: జిల్లాలో చోరీలు అరిక ట్టేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేస్తున్నట్లు రాయలసీమ డీఐజీ కోయ ప్రవీణ్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం ఎస్పీ హర్షవర్ధన్ రాజుతో కలిసి పులివెందుల డీఎస్పీ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ పులివెందులలో జరుగుతున్న వరుస దొంగతనాలను అరికట్టేం దుకు జిల్లా ఎస్పీ ప్రణాళికలను సిద్ధం చేశార న్నారు. ఇప్పటివరకు 9పాత కేసులను చేధించి సుమారు రూ.5లక్షలను రికవరీ చేయడం జరి గిందన్నారు. జిల్లా వ్యాప్తంగా బయట నుంచి కొత్త వ్యక్తులు వచ్చి చోరీలకు పాల్పడుతున్నా రన్నారు. వారిని పట్టుకునేందుకు పోలీసు బం దోబస్తు ఏర్పాటు చేసి గస్తీ నిర్వహిస్తున్నామ న్నారు. అలాగే ప్రధాన కూడళ్లల్లో సీసీ కెమె రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేప డుతున్నామన్నారు. జూదం, సారాయి, గం జాయి, మట్కా తదితర అసాంఘిక కార్యకలా పాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. పులివెందుల డివిజన్ పరిధిలో జరిగే అసాం ఘిక కార్యకలాపాలపై ఆయన చర్చించారు. కార్యక్రమంలో డీఎస్పీ మురళీ నాయక్, సీఐలు జీవన్ గంగానాథ బాబు పాల్గొన్నారు.

ఎవరూ ఆకలితో అలమటించకూడదు
మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

రాయచోటి అర్బన్: రాష్ట్రంలో ఎవరూ ఆకలితో అలమటించ కూడదనేది ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్‌ను జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సంద ర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదల కడుపు నిం పాలన్నదే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. దినసరి కూలీలు, పరిశ్రమల్లో పనిచేసేవారికి రూ. 5 లకే రుచిక రమైన భోజనం, టిఫిన్లు అందజేస్తారన్నారు.

- రాష్ట్రంలో డ్వాక్రా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి మండిపల్లె రాం ప్రసాద్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని బస్టాండువద్ద గల మెప్మా కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన మెప్మా అర్బన్ మార్కెట్‌ను మంత్రి ప్రారం భించారు. అర్హత కలిగిన ప్రతి మహిళను డ్వాక్రా సంఘంలో సభ్యురాలిగా చేర్పించి సంఘాల బలో పేతానికి డ్వాక్రా సభ్యులు కృషిచే యాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్ర న్, మున్సిపల్ కమిషనర్ వాసుబాబు, మెప్మా అధికారి అబ్బాస్‌అలీఖాన్, అధికారపార్టీనేతలు, డ్వాక్రామహిళలు పాల్గొన్నారు.



అన్నా క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, కలెక్టర్ శ్రీధర్

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

రామాపురం: అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథ కాలు అందించి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథం లో నడిపిస్తామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రామాపురం మండ లంలో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం ప్రజా దర్బార్ కార్యక్రమానికి మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాయచోటి, తంబళ్లపల్లె, పీలేరు నియోజకవర్గాల్లో నీటి సమస్య అధికంగా ఉందని, సమస్య పరిష్కరానికి చర్యలు తీసుకుంటామన్నారు. కలెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ జిల్లాలో అర్హులందరికీ పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అందజేయనున్నట్లు చెప్పారు. కార్యక్ర మంలో మాజీ ఎమ్మెల్యే ద్వారకనాధరెడ్డి, ఆర్డీఓ రం గస్వామి, డీపీఓ ధనలక్ష్మి పాల్గొన్నారు.

ఈ ఏడాది కృష్ణా జలాలు ఇవ్వలేం

- వచ్చే సీజన్‌లోఇస్తామని ప్రకటించిన మంత్రి నిమ్మల
- ఎదురు చూస్తున్న కరువు రైతాంగానికి తీరని ద్రోహం

బి.కొత్తకోట/మదనపల్లె: హంద్రీ-నీవా ప్రాజెక్టు ద్వారా ఈ ఏడాది ఉమ్మడి చిత్తూరు జిల్లాకు కృష్ణా జలాల తరలింపు లేదని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తేల్చి చెప్పేశారు. ప్రస్తుత ఖరీఫ్‌లో తీవ్ర వర్షాభావంతో పంటలు సాగు చేయలేని పరిస్థితుల్లో ఉన్న రైతాంగానికి కృష్ణా జలా లతో చెరువులను నింపి ఆదుకుంటారని ఎదురుచూ స్తుంటే ప్రభుత్వం తీరని ద్రోహం చేసింది. మంత్రి సోమవారంతంబళ్లపల్లె, మదనపల్లె నియోజకవర్గాల్లో హంద్రీ-నీవా ప్రాజెక్టు.. పుంగనూరు ఉపకాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మదనప ల్లెలో మీడియాతో మాట్లాడుతూ వాస్తవాలను వక్రీక రించారు. కాలువలో లీకేజీలంటూ ఆరోపించారు. గత సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సాధించిన ఘనతను, వైఎస్.రాజశేఖర్‌రెడ్డి చేపట్టిన పనులను చంద్రబాబు చేశారంటూ వాస్తవాలను కప్పిపుచ్చేలా మాట్లాడారు. ప్రధానంగా వచ్చే సీజన్‌లో పుంగనూరు ఉపకాలువకు నీళ్లిస్తామని ప్రకటించడంతో ఈ ఏడాది జలాల తర లింపు లేదని తేలిపోయింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం లో ఏటా కృష్ణా జలాలను తరలించి చెరువులు, సమ్మ ర్‌స్టోరేజీ ట్యాంకులకు నింపారు. ఈ ఏడాది ఇలాగే చేస్తారని రైతులు వేచి చూస్తుంటే వారి ఆశలపై మంత్రి నీళ్లు చల్లారు. పీబీసీ విస్తరణ పనులు చేశాక నీళ్లి స్తామని ప్రకటించేశారు. వైఎస్సార్‌సీపీ సర్కార్ విస్తర ణతో పనిలేకుండా మూడేళ్ల 6.4618 టీఎంసీల కృష్ణా జలాలను తరలించిన విషయాన్ని మంత్రి విస్మరిం చారు. హంద్రీ-నీవా ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి 70శాతానికిపైగా పనులు పూర్తి చేయించింది దివంగత సీఎం వైఎస్.రాజశేఖర్‌రెడ్డి అయితే అది చంద్రబాబు చేసిందని వాస్తవాన్ని కప్పిపుచ్చారు. మదనపల్లె పట్టణ ప్రజల దాహార్తిని శాశ్వతంగా తీర్చాలని చిప్పిలి, గుం టివారిపల్లె సమ్మర్‌స్టోరేజీ ట్యాంకుల నిర్మాణం చేప ట్టింది వైఎస్ఆర్. అది కూడా చంద్రబాబే చేపట్టారని అబద్ధాలు చెప్పారు.



కురబలకోట మండలం దొమ్మనబావి వద్ద పుంగనూరు ఉపకాలువను పరిశీలిస్తున్న మంత్రి రామానాయుడు

నెలరోజుల్లో పీబీసీ విస్తరణ పనులు

గత సీఎం వైఎస్ జగన్ మంజూరు చేసిన హం ద్రీ-నీవా ప్రాజెక్టు పుంగనూరు ఉపకాలువ (పీబీసీ) విస్తరణ పనులు నెల రోజుల తర్వాత చేపట్టనున్నటు మంత్రి నిమ్మల రామానాయుడు ప్రకటించారు. సోమవారం చిప్పిలి వద్ద నిర్మిస్తున్న సమ్మర్‌స్టోరేజీ ట్యాంకు నిర్మాణపనులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఐదేళ్ల జగన్ పాలనలో రాయలసీమ ప్రాజెక్టులు వెనక్కి వెళ్లిపోయిన పరిస్థితి తలెత్తింద న్నారు. 3,850 క్యూసెక్కుల సామర్థ్యంతో పంపులతో సహా హంద్రీ-నీవా నీరు తెచ్చేందుకు చంద్రబాబు ఏ ర్పాట్లు చేసినప్పటికీ,జగన్ ప్రభుత్వంలో కాలువ విస్తరణ జరగక, పంపులన్నీ బాగున్నప్పటికీ 1800 క్యూసెక్కుల నీటిని తీసుకురాలేని స్థితికి తీసుకెళ్లార న్నారు. ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా అభివృ ద్ధి పనులు చేసుకుంటూ వస్తున్నామన్నారు. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, సబ్ కలెక్టర్ మేఘస్వరూప్, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రేరణ పెరగాలి!

- వచ్చే నెల 15 వరకు గడువు పెంపు
- ఆవిష్కరణలపై పలు పాఠశాలల అనాసక్తి

మదనపల్లె సిటీ: పాఠశాలల స్థాయిలోనే విద్యా ర్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని రగిలించి వారితో కొత్త ఆవిష్కరణలను చేయించాలనే లక్ష్యంతో రూపొం దించిన ప్రేరణ (ఇన్‌స్పైర్ మనక్) కార్యక్రమానికి కొన్ని పాఠశాలల విద్యార్థులే ఆసక్తి చూపు తున్నారు. పలు సమస్యలకు పరిష్కారం చూపేలా ఆవిష్కరణలు చేస్తున్నారు. కానీ చాలా పాఠశా లలు ఈ కార్యక్రమానికి దూరంగా ఉంటున్నాయి. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రేరణ మనక్ అవా ర్డుల కోసం పాఠశాలల విద్యార్థుల నుంచి ఆవి ష్కరణ నామినేషన్లను స్వీకరిస్తున్నారు. గడువు ముగిసే సమయానికి జిల్లాలో లక్ష్యాలకు దూరం గా పాఠశాలలు నిలిచాయి. దీంతో ప్రభుత్వం వచ్చే నెల 15వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో నామినే షన్లు రిజిస్ట్రేషన్లు చేసుకునే గడువును పొడిగించిం ది. ఇప్పటికైనా అన్ని పాఠశాలల నుంచి విద్యా ర్థులు నూతన ఆవిష్కరణలతో నామినేషన్లను రిజిస్ట్రేషన్ చేసుకునేలా ఉపాధ్యాయులు వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. ఇప్పటి వరకు కేవలం 1100 నామినేషన్లు వచ్చాయి.

ఎందుకీ పరిస్థితి

కొన్ని పాఠశాలలు, విద్యార్థులు మాత్రమే ఈ ఆవి ష్కరణలపై దృష్టి పెడుతున్నారు. ప్రైవేటు పాఠ శాలలు, ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలు ఆసక్తి చూపడం లేదు. ప్రభుత్వ పాఠశాలలో కేజీబీవీ, మోడల్, జెడ్పీ ఉన్నత పాఠశాలలు ఆసక్తి చూపుతుండగా మిగిలిన పాఠశాలలు పెద్దగా పట్టించుకోవడం లేదు. బాలలు తయారు చేసిన ప్రాజెక్టులు, ఆవిష్కరణలతో సైన్సు, వైజ్ఞానిక మేళాలకు ఆర్భాటంగా నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలు ప్రేరణ మనక్ ప్రదర్శనల వైపు వారిని అడుగులు వేయించడంపై దృష్టి పెట్టడం లేదు. జిల్లా విద్యాశాఖ అధికారులు కూడా అనా సక్తి చూపుతున్న పాఠశాలలపై దృష్టి సారించి అం దరూ ఆవిష్కరణలు చేసేలా ప్రోత్సహించాలి.




రాష్ట్ర స్థాయి ప్రేరణ మనక్ ప్రదర్శనలో తంబళ్లపల్లె మండలం కన్నెమడుగు జెడ్పీహెచ్ఎస్ విద్యార్థి (ఫైల్)

దాటని లక్ష్యం
అధికారుల ఉత్తర్వుల ప్రకారం జిల్లా వ్యాప్తం గా ప్రేరణ మనక్ అవార్డుల కోసం నామినే షన్లు సమర్పించేందుకు ఆహ్వానించింది. జిల్లాలో 525 ఉన్నత, 300 ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయి. ఒక్కో పాఠశాలలో 5-10 తరగతి చదువుతున్న విద్యార్థులకు కనీసం 5 నామినేషన్లను ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలనే నిబంధనను పెట్టారు. దీని ప్రకారం జిల్లా వ్యాప్తంగా సుమారు 4వేల నామినేషన్ల రిజిస్ట్రేషన్లను విద్యాశాఖ లక్ష్యంగా సూచించింది. ఈ విద్యా సంవత్సరం నామినే షన్ల ప్రక్రియ జులై 1న ప్రారంభమై ఈ నెల 15వతేదీతో ముగిసింది. కేవలం 1100కు చేరింది. దీంతో లక్ష్యం దాటలేదు. జిల్లానే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉండ టాన్ని గమనించిన రాష్ట్ర విద్యాశాఖ రిజిస్ట్రేషన్ల తుది గడువును వచ్చే నెల 15వ తేదీ వరకు పొడిగించారు.

పాఠశాలలు:	825
ఇప్పటివరకు వచ్చిన నామినేషన్లు:	1100
గతేడాది వచ్చిన నామినేషన్లు:	2700
జిల్లా స్థాయికి ఎంపికైనవి :	328
రాష్ట్ర స్థాయికి ఎంపికైనవి :	21
జాతీయ స్థాయికి:	2



నామినేషన్ల రిజిస్ట్రేషన్లు పెంచేలా కార్యాచరణ



ఇన్‌స్పైర్ మనక్‌కు నామి నేషన్ల రిజిస్ట్రేషన్లు పెం చేలా కార్యాచరణ అమలు చేస్తాం. 30వతే దీలోపు నామినేషన్ల చేయాలని ఆయా పాఠశాలల హెచ్‌ఎంలకు ఆదేశాలు ఇచ్చాం. వచ్చే నెల దసరా సెలవులు పురస్కరించుకుని అన్ని పాఠశాలలు పాల్గొ నేలా చూస్తాం. జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు అన్ని పాఠశాలలకు త్వరలో సర్క్యులర్ పంపుతాం. ఉపాధ్యాయులు విద్యార్థులను ఆ వైపుగా ప్రోత్సహించాలి.

-మార్ల ఓబుల్‌రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి

ఓపెన్ స్కూల్ ప్రవేశానికి 28లోపు దరఖాస్తు చేసుకోవాలి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డి నేటర్ శ్రీనివాసరాజు, డీవైఈఓ శ్రీరాం పురుషోత్తం

మదనపల్లె సిటీ: ఓపెన్ స్కూల్‌లో పదో తరగతి, ఇం టర్మీడియట్ ప్రవేశానికి ఈ నెల 28వతేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ఓపెన్ స్కూల్ జిల్లా కోఆ ర్డినేటర్ శ్రీనివాసరాజు, డీవైఈఓ శ్రీరాం పురు షోత్తం తెలిపారు. సోమవారం స్థానిక జీఆర్‌టీ ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్కూల్ కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ బడి మధ్యలో మానివేసిన విద్యార్థులకు ఓపెన్ స్కూల్ ద్వారా తిరిగి విద్యను అభ్యసించడం ఒక వరమన్నారు. ఓపెన్ స్కూల్ ద్వారా 14 సంవ త్సరాలు వయసు పూర్తయినవారు పదవ తరగ తిలో, 15 సంవత్సరాల వయస్సు పూర్తయి పదో తరగతి పూర్తి చేసిన వారు ఇంటర్మీడియట్‌లో ప్రవేశం పొందవచ్చునన్నారు. ఓపెన్ స్కూల్ ద్వారా పొందిన సర్టిఫికెట్ రెగ్యులర్ విద్యార్థులు పొందిన సర్టిఫికెట్‌తో సమానమైన విలువ కలిగి ఉంటుందన్నారు. దీని ద్వారా ఇంజనీరింగ్, మెడిసిన్ తదితరత కోర్సులు పూర్తి చేసుకోవచ్చు నన్నారు. ఈనెల 29,30 తేదీల్లో ఆన్‌లైన్‌లో రూ.200 అపరాధ రుసుంతో దరఖాస్తు చేసుకోవ చ్చునన్నారు. కార్యక్రమంలో జిల్లా స్కౌట్స్,గైడ్స్ సెక్రటరీ నరసింహారెడ్డి,వెంకట్రామరాజు, ఎస్ టీయు నాయకులు మధుసూధన్, చంద్రశేఖర్ తది తరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

బోరు కేబుల్ ధ్వంసం



దౌలత్‌ఖాన్‌పల్లెలో బోరు మోటారు వద్ద కేబుల్ కోసేసిన దృశ్యం

గుర్రంకొండ : గుర్తు తెలియని దుండగులు బోరుకేబుల్, ఫ్యూజులు ధ్వంసం చేసిన సంఘటన మండలంలోని గుర్రంకొండ పంచాయతీ దౌలత్‌ఖాన్‌పల్లెలో జరిగింది. గ్రామానికి చెందిన పూజారి రెడ్డెప్ప వ్యవసాయం చేసుకొంటూ జీవనం సాగిస్తున్నాడు. గ్రామానికి సమీపంలో ఉన్న వ్యవసాయ పొలం వద్ద రాత్రి బోరు మోటారు ఆన్ చేసేందుకు రెడ్డెప్ప వెళ్లాడు. అప్పటికే బోరుమోటారుకు అమర్చిన కేబుల్‌ను, పక్కనే ఉన్న ఫ్యూజులను ఇష్టాను సారం కోసేసినట్లు కనిపించింది. గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు కక్షగట్టి ఇలాంటి చర్యకు పాల్పడ్డారని బాధిత రైతు ఆరోపిస్తున్నాడు. జరిగిన సంఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు.

రైలు కింద పడి వ్యక్తి మృతి



రైల్వేకోడూరు అర్బన్ : మండలంలోని శెట్టిగుంట రైల్వే స్టేషన్ సమీపంలో సోమవారం గుర్తు తెలియని వ్యక్తి(42) రైలు కిందపడి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రేణిగుంట రైల్వే ఎస్ఐ రవి కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం కోడూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

కరెంట్ షాక్‌తో వ్యక్తికి గాయాలు

మదనపల్లె : పశువులకు నీరు పెట్టేందుకు వెళుతూ ఓ వ్యక్తి కరెంట్ షాక్‌కు గురై గాయపడగా, అతడిని కాపాడే ప్రయత్నంలో మరో ఇద్దరు స్వల్పంగా గాయపడిన సంఘటన సోమవారం మదనపల్లె మండలంలో జరిగింది. అనపగుట్టకు చెందిన నాగరాజు(60) ఉదయం పశువులకు నీరు పెట్టేందుకు, నీటి బకెట్ తీసుకుని వెళ్తుండగా బట్టలు ఆరేసే కమ్మీపై కరెంటు వైర్ పడి ఉండటాన్ని గమనించి, పక్కకు తీసేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో కరెంట్ షాక్‌కు గురై గాయపడ్డాడు. ఇది గమనించిన అతడి కోడలు ప్రమీల (35) మనవడు సుశాంత్ (13) నాగరాజును కాపాడేందుకు వెళ్లి కరెంట్ షాక్ కు గురై స్వల్పంగా గాయపడ్డారు. గమనించిన స్థానికులు బాధితులను స్థానిక ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి తరలించారు.

ఈ క్రాప్ వందశాతం

- అన్నమయ్య జిల్లాలో వేగవంతంగా ఈ క్రాప్ నమోదు
- ఈ- కేవైసీ 98 శాతం పూర్తి
- 30న తుది జాబితా ప్రకటన

జిల్లాలో రైతుల సంఖ్య	: 90345
వ్యవసాయ సాగు (ఇప్పటి వరకు)	: 1,96,501 ఎకరాలు
ఈ క్రాప్ నమోదు	: వంద శాతం
ఈ కేవైసీ నమోదు	: 98 శాతం



రాయచోటి : రైతులు పండించిన పంటలకు ప్రభుత్వ పరమైన పథకాలు, రాయితీలు అందాలంటే ఈ-క్రాప్, ఈ-కేవైసీల నమోదు తప్పనిసరి. జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి రైతులు సాగు చేసిన పంటల నమోదు చేసి అప్‌లోడ్ చేశారు. ఈ ప్రక్రియలో జిల్లా వ్యవసాయ యంత్రాంగం నిర్ణీత గడువులోపు రెవెన్యూ శాఖ పరిధిలోని వీఆర్‌ఓలు, సిబ్బందితో సమన్వయం చేసుకుని రైతులు సాగు చేసిన పంటల వివరాలు, వారి గుర్తింపుకు సంబంధించిన వాటిని అప్‌లోడ్ చేసి ఉన్నతాధికారుల మన్ననలు పొందారు. అన్నమయ్య జిల్లాలో ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేశారు. వాస్తవానికి ఈ-క్రాప్ నమోదు గడువు ఈనెల 15తో ముగిసింది. అయితే చాలా మంది రైతులు నమోదులో వెనుకబడి ఉండటంతో ప్రభుత్వం ఈనెల 23వ తేదీ వరకు గడువు పెంచింది. పెంచిన గడువు కూడా సోమవారంతో ముగిసింది. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఈనెల 25వ తేదీ నుంచి 27 వరకు ముసాయిదా జాబితాను ప్రకటించనున్నారు. తుది జాబితాను ఈనెల 30వ తేదీన ప్రకటించనున్నట్లు జిల్లా వ్యవసాయాధికారి చంద్రనాయక్ తెలిపారు.

ఈ-క్రాప్ వంద శాతం.. ఈ-కేవైసి 98 శాతం

వ్యవసాయాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు సంబంధించిన ఈ- క్రాప్ నమోదులో వంద శాతం సాధించారు. అలాగే ఈ-కేవైసీ చేయించడంలో 98 శాతం పూర్తి చేశారు. జిల్లాలో 90345 మంది రైతులకు సంబంధించి సోమవారం సాయంత్రానికి 1,96,501 ఎకరాలలో సాగైన పంటలకు ఈ-క్రాప్ నమోదుతో వంద శాతం పూర్తి చేశారు. అలాగే 1,87,368 ఎకరాలకు సంబంధించిన ఈ-కేవైసీని పూర్తి చేసి 98 శాతంతో ముందున్నారు.

ఉపయోగాలు

ఈ-క్రాప్ నమోదు వల్ల రైతులు, కౌలు రైతులు ప్రయోజనం పొందనున్నారు. ప్రకృతి వైపరీత్యాలు, ఇతర కారణాల వల్ల పంటలు నష్టపోతే ప్రభుత్వ పరంగా అందించే పరిహారం ఈ-క్రాప్ నమోదు చేసుకున్న రైతులకే వర్తిస్తుంది. పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20వేల పెట్టుబడి సాయం, అలాగే పండించిన పంటలను ప్రభుత్వానికి అమ్ముకోవడం ద్వారా మద్దతు ధర పొందేందుకు ఇది తప్పనిసరి. పంటల బీమా, పంట రుణాలు, సున్నా వడ్డీ రాయితీ పొందాలన్నా ఈ నమోదు ఉండాలి. గడువులోగా ఈ-కేవైసీ చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వ పరమైన అన్ని సదుపాయాలు సమకూరతాయని వ్యవసాయాధికారులు చెబుతున్నారు.

ఎన్‌ఐసీ యాప్‌లో వివరాలు

గతంలో ఈ క్రాప్ నమోదును రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించేది. గత ఏడాది ఆగస్టు నుంచి కేంద్రం ప్రత్యేక యాప్ ద్వారా నమోదుకు చర్యలు చేపట్టింది. దీనిని రైతు సేవా కేంద్రాల ద్వారా ఎన్‌ఐసీ యాప్‌లో నమోదు చేస్తున్నారు. రైతు పూర్తి వివరాలతో పాటు పండించిన పంట, విస్తీర్ణం తదితర వివరాలన్నీ ఇందులో ఉంటాయి.

సమన్వయంతోనే పూర్తి చేశాం



వ్యవసాయ అనుబంధ శాఖలు, రెవెన్యూ శాఖల సమన్వయంతో రైతులకు ఈ-క్రాప్, ఈ-కేవైసీపై అవగాహన కల్పించడంతో పాటు ప్రభుత్వం నిర్ణయించిన గడువు లోపు వంద శాతం ఈ-క్రాప్ నమోదు చేశాం. అలాగే ఈ- కేవైసీని కూడా చివరి రోజున కూడా సాధ్యమైనంతగా వంద శాతం అయ్యేలా మండల వ్యవసాయాధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది ప్రయత్నాలు చేశారు. అందరి సమన్వయంతోనే రైతులకు మేలు చేసే కార్యక్రమాన్ని పూర్తి చేశాము. – చంద్రనాయక్, జిల్లా వ్యవసాయ శాఖాధికారి, అన్నమయ్య జిల్లా.

విలేకరి పేరుతో బెదిరింపులు

వీరబల్లి : మండలంలోని ఒడివీడు పంచాయతీలోని దూళ్ల హరిజనవాడకు చెందిన శ్రీను అనే వ్యక్తి తాను విలేకరిని అంటూ బెదిరిస్తున్నాడని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడుకు అదే గ్రామానికి చెందిన దూళ్ల సుబ్బమ్మ, లక్ష్మీదేవిలు ఫిర్యాదు చేశారు. శ్రీనుపై మూడు రోజుల క్రితం స్థానిక వీరబల్లి పోలీస్ స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. ఇతను తమను చాలా ఇబ్బందులు పెడుతున్నాడని వెంటనే చర్యలు తీసుకోవాలని బాధితులు ఎస్పీకి విన్నవించారు.

డిప్యూటీ తహసీల్దార్‌పై చర్య తీసుకోవాలి



డీటీ రెడ్డెప్పపై సబ్ కలెక్టరేట్ ఏఓకు ఫిర్యాదు చేస్తున్న బీవైఎస్ అధ్యక్షుడు పునీత్

మదనపల్లె : ప్రభుత్వ నియమ నిబంధనలు, సివిల్ సప్లైస్ యాక్ట్‌కి విరుద్ధంగా రేషన్‌షాపుల నిర్వహణకు సంబంధించి అవకతవకలకు పాల్పడుతూ, అవినీతిని ప్రోత్సహిస్తున్న డిప్యూటీ తహసీల్దార్ రెడ్డెప్పపై చర్యలు తీసుకోవాలని బహుజన యువసేన(బీవైఎస్) అధ్యక్షుడు పునీత్ డిమాండ్ చేశారు. సోమవారం డీటీ రెడ్డెప్ప అవినీతి, అక్రమాలపై సబ్ కలెక్టరేట్ ఏఓకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్ల నియామకంలో డీటీ పూర్తి స్థాయిలో అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సివిల్ సప్లైస్ యాక్ట్‌కు సంబంధించి క్రిమినల్ యాక్టివిటీస్, 6ఏ చట్టం కింద అక్రమాలు చేస్తున్న సివిల్ సప్లయిస్ డీటీ రెడ్డెప్పపై చర్యలు తీసుకుని, తక్షణమే సస్పెండ్ చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బీవైఎస్ నాయకులు హరీష్, ఆది, శశికుమార్, పూర్ణ, జగదీష్, నందీష్, సాదిక్, వినయ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు సంఘటనల్లో ఇద్దరి మృతి

జమ్మలమడుగు రూరల్ : జమ్మలమడుగు మండల పరిధిలో జరిగిన రెండు వేర్వేరు సంఘటనల్లోఇద్దరు యువకులు మృతి చెందినట్లు పట్టణ ఎస్ఐ రామక్రిష్ణ తెలిపారు. ఎస్ఐ ఇచ్చిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని దేవగుడి గ్రామంలో ఈ నెల 21వ తేదీ వివాహం జరిగింది. దీంతో గ్రామానికి చెందిన షేక్. మహబుబ్‌బాషా (32) మరో ముగ్గురు స్నేహితులు కలసి మద్యం సేవించడానికి పెన్నానది లోకి వెళ్లారు. ముగ్గురు స్నేహితులు ఇంటికి రాగా మహబుబ్ బాషా ఇంటికి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు రెండు రోజులుగా గాలించినా ఆచూకీ లభించలేదు. చివరకు సోమవారం పెన్నానదిలో మృతదేహం లభించింది. ఇతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. తండ్రి అబ్దుల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. అలాగే గూడెంచెరువు గ్రామంలోని రాజీవ్‌నగర్ కాలనీలో కాపురం ఉంటున్న దస్తగిరి (40) అనే యువకుడు మద్యానికి బానిస అయ్యాడు. దీంతో అప్పులు ఎక్కువై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతనికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. కుటుబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ట్రిపుల్ ఐటీలో భద్రత పటిష్టం

వేంపల్లె : ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ ట్రిపుల్ ఐటీలో ఉంటున్న విద్యార్థులు, ఉద్యోగుల భద్రతను మరింత పటిష్టం చేసే దిశగా చర్యలు తీసుకోనున్నట్లు ట్రిపుల్ ఐటీ పరిపాలన అధికారి డాక్టర్ రవికుమార్ పేర్కొన్నారు. సోమవారం ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో డైరెక్టర్ కుమార స్వామి గుప్తా ఆదేశాల మేరకు సెక్యూరిటీ అధికారి, సూపర్‌వైజర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బయటి వ్యక్తులు ఇకనుంచి క్యాంపస్‌లోకి రావాలంటే అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అలాగే క్యాంటీన్లు, మెస్‌లలో పనిచేస్తున్న వారు సెక్యూరిటీ ప్రధాన ద్వారం వద్ద బయోమెట్రిక్ వేసి రావాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారికి ఇచ్చిన పేరెంట్ ఐడీ కార్డు, నివాసిత ఉద్యోగుల తల్లిదండ్రులు, బంధువులు ఆయా ఉద్యోగులతో ఫోన్ ద్వారా ధ్రువీకరించిన తర్వాత మాత్రమే అనుమతించాలని సెక్యూరిటీ గార్డులకు ఏఓ ఆదేశించినట్లు చెప్పారు. కార్యక్రమంలో సెక్యూరిటీ ఆఫీసర్ శరవన్ కుమార్, సెక్యూరిటీ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

తిరుమల లడ్డూను రాజకీయం చేయడం దారుణం

పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



విలేకరులతో మాట్లాడుతున్న పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

కలకడ : ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానానికి రాజకీయ రంగు పులమడం, శ్రీవారి ప్రసాదాలపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం శ్రీవారిని అనుమానించడమేనని పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కలకడ శ్రీనివాసరెడ్డి వ్యాపార సముదాయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో సాంకేతిక పరిజ్ఞానంతో ఆగమ సలహా మండలి సంప్రదింపులతో 3.5 లక్షల లడ్డూల తయారీ సామర్థ్యాన్ని పెంచారని గుర్తు చేశారు. కేవలం లడ్డూ తయారీ సామర్థ్యం పెంచడమేకాకుండా తిరుమల పవిత్రతను పెంచడం కోసం ల్యాబ్ వ్యవస్థను పటిష్టం చేశారన్నారు. ఒక్కరి నిర్ణయంతో నెయ్యి కొనుగోలు టెండర్ రాదని కొన్ని దశాబ్దాలుగా ఒకే పద్ధతిలో జరుగుతోందని, ఆరు మాసాలకు ఒకమారు ఆన్‌లైన్‌లో టెండర్లు పిలిచినా నాణ్యతా ప్రమాణాలను సబ్‌కమిటీ సభ్యులు పరిశీలిస్తారన్నారు. ఆ కమిటీలో ప్రస్తుతం కేబినెట్‌లో ఉన్నవారు కూడా ఉన్నారని చెప్పారు. ప్రతి ట్యాంకర్ నుంచి మూడు చోట్ల శ్యాంపిల్ తీసి క్షుణ్ణంగా పరిశీలిస్తారన్నారు. ఎలాంటి నాణ్యత లేకుంటే వెనక్కు పంపుతారని తెలిపారు. ఇంత పకడ్బందీగా చేసే తిరుమల ప్రసాదం లడ్డులో జంతువుల కొవ్వు కలిసిందనే ఆరోపణ తగదన్నారు. నిరాధార ఆరోపణలు మాని అభివృద్ధిపై, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంపై కూటమి ప్రభుత్వం శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కమలాకర్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, నాయకులు ప్రకాష్‌రెడ్డి, కరీముల్లా, జిలానీ, కేఎస్‌మస్తాన్, వెంకటరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, చక్రధర్, దినేష్‌కుమార్ రెడ్డి, శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

మరణిస్తూ మంచిపని!

దేహాన్ని దానం చేసిన వ్యవసాయ శాస్త్రవేత్త నరసింహారెడ్డి



కదిరి అర్బన్ : ఆయనో వ్యవసాయ శాస్త్రవేత్త. ఉద్యోగంలో ఉన్నన్ని రోజులూ నూతన వంగడాలు కనిపెడుతూ రైతుకు, సమాజానికి ఎంతో ఉపయోగపడ్డారు. పదవీ విరమణ తర్వాత కూడా నిత్యం సమాజం గురించే ఆలోచించేవారు. చివరకు తన ప్రాణం పోయినా ఎందరో మెడికల్ విద్యార్థులకు మేలు జరిగేలా తన దేహాన్ని దానం చేశారు. ఆయనే కదిరి వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్తగా (1999) పని చేసిన డాక్టర్ పూడూరు నరసింహారెడ్డి(86). వయస్సు మీద పడటంతో సోమవారం వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరులోని తన స్వగృహంలో నరసింహారెడ్డి మృతి చెందారు. ఆయన బతికి ఉన్నప్పుడే మరణానంతరం తన శరీరాన్ని దానం చేయాలని కుటుంబీకులకు చెప్పారు. దీంతో కుటుంబ సభ్యులు ఆయన మృతదేహాన్ని వైద్య విద్యార్థుల పరిశోధన కోసం కడప రిమ్స్ ఆస్పత్రికి అప్పగించారు. ఇందుకు ఆయన భార్య లీలావతి కూడా పూర్తిగా అనుమతించారు.

విత్తన వేరుశనగ రకాల సృష్టికర్త

నరసింహారెడ్డి 1987లో కదిరి అగ్రికల్చర్ రీసెర్స్ స్టేషన్‌లో బ్రీడర్‌గా ఉద్యోగ జీవితం ప్రారంభించారు. 1995లో ప్రిన్సిపల్ సైంటిస్ట్‌గా పదోన్నతి పొందారు. ఆయన ఆధ్వర్యంలో 1993లో జేఎల్24 రకాలను సంకరపరచి 'వేమన' అనే కొత్త రకం వంగడాన్ని ఉత్పత్తి చేశారు. అలాగే కదిరి–4 అనే రకం విత్తన వేరుశనగను కూడా అభివృద్ధి చేశారు.

ఆస్తి కోసం అమ్మనే చంపేశాడు

కత్తితో గొంతు కోసిన వైనం



మృతి చెందిన షఫియా బేగం

ములకలచెరువు : ఆస్తి కోసం కుమారుడు అమ్మనే చంపిన సంఘటన అన్నమయ్య జిల్లా ములకలచెరువులో జరిగింది. స్థానికులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రంలోని కదిరి రోడ్డులో నివాసముంటున్న అగ్రహారం షఫీయాబేగం (55)కు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఆమె భర్త హైదర్‌వలీ కొన్ని నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. ముగ్గురు బిడ్డలకు వివాహాలు చేశారు. షఫియాబేగం, చిన్న కుమారుడు రెడ్డిబాషా(32), అతని భార్య ఆర్షియా కలిసి ఒకే ఇంట్లో నివాసం ఉంటున్నారు. అయితే కొన్ని రోజులుగా భూముల విషయంలో తల్లి, చిన్న కుమారుడు తరచూ గొడవ పడేవారు. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో వారి మధ్య వాగ్వాదం మొదలైంది. దీంతో ఒక్కసారిగా రెడ్డిబాషా కత్తి తీసుకొని తల్లిపై విచక్షణ రహితంగా దాడి చేసి, గొంతు కోశాడు. రక్తం మడుగులో పడి ఉన్న ఆమెను కొడుకు, కోడలు కలిసి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమించడంతో మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గంమధ్యలో మరణించింది. విషయం తెలుసుకున్న ములకలచెరువు ఎస్ఐ గాయత్రి సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతురాలి కుమార్తె సోనియా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

సిద్దవటం : మండలంలోని భాకరాపేట- సిద్దవటం మార్గంలో అయ్యప్ప స్వామి గుడి సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి(40) మృతి చెందారని సిద్దవటం ఏఎస్ఐ సుబ్బరామచంద్ర తెలిపారు. భాకరాపేట వైపు నుంచి సిద్దవటం వైపు ద్విచక్రవాహనంలో సోమవారం ఒక వ్యక్తి అతి వేగంగా ప్రయాణించాడన్నారు. భాకరాపేట, సిద్దవటం ప్రధాన రహదారిలోని అయ్యప్ప స్వామి గుడి సమీపంలోకి రాగానే మోరీని ఢీకొని కల్వర్టులో పడి అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని కడప రిమ్స్‌కు తరలించారు. మృతుని వివరాల కోసం విచారిస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

ప్రొద్దుటూరులో చైన్ స్నాచింగ్

ప్రొద్దుటూరు క్రైం : పట్టణంలోని జిన్నారోడ్డులో పట్టపగలే చైన్ స్నాచింగ్ జరిగింది. అందరూ చూస్తుండగానే గుర్తు తెలియని దుండగుడు వృద్ధురాలి మెడలో నుంచి బంగారు చైన్‌ను లాక్కొని పారిపోయాడు. టూ టౌన్ పోలీసులు తెలిపిన మేరకు.. గండికోట నాగమునెమ్మ జిన్నారోడ్డులో నివాసం ఉంటోంది. కూరగాయలు తెచ్చుకునేందుకు ఆమె సోమవారం ఉదయం 9.45 సమయంలో జిన్నారోడ్డులోకి వచ్చింది. ఈ క్రమంలో కూరగాయలు తీసుకొని ఇంటికి వెళ్తుండగా ఒక వ్యక్తి వెనుక వైపు నుంచి బైక్‌లో వచ్చి ఆమె మెడలోని బంగారు చైన్‌ను లాక్కొని పరారయ్యాడు. దుండగుడు చైన్ లాగే క్రమంలో నాగమునెమ్మ కింద పడి కాలుకు గాయమైంది. దొంగ అంటూ ఆమె గట్టిగా కేకలు వేసేలోపే అతను వేగంగా బైక్‌లో పారిపోయాడు. చైన్ స్నాచర్ తలకు నల్లటోపి పెట్టుకుని ముఖానికి మాస్క్ ధరించి యూనికాన్ బైక్‌లో వచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు. దొంగ కోసం పోలీసులు గాలిస్తున్నారు.బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది.

రోడ్డు ప్రమాదంలో భవన నిర్మాణ కార్మికుడి దుర్మరణం



నరేష్ (ఫైల్)

మదనపల్లె : ద్విచక్ర వాహనాన్ని బొలెరో వాహనం ఢీకొన్న రోడ్డు ప్రమాదంలో భవన నిర్మాణ కార్మికుడు అక్కడికక్కడే దుర్మరణం పాలైన సంఘటన సోమవారం మదనపల్లె మండలంలో జరిగింది. పుంగనూరు మండలం నేతిగుట్లపల్లి పంచాయతీ కురవూరు గ్రామానికి చెందిన మునిరత్నం రత్నమ్మ దంపతుల కుమారుడు వరంపేట నరేష్ (35) భవన నిర్మాణ పనులలో భాగమైన సెంట్రింగ్ పని చేస్తూ జీవిస్తున్నాడు. అతనికి భార్య సునీత, కుమార్తె నవ్య(10) కుమారుడు మునిరత్నం (07)ఉన్నారు. సోమవారం ఉదయం నరేష్ స్థానికుడైన రామకృష్ణతో కలిసి ద్విచక్ర వాహనంలో మదనపల్లెకు బయలుదేరాడు. మార్గమధ్యంలో వలసపల్లి పంచాయతీ జ్యూస్ ఫ్యాక్టరీ వద్ద ద్విచక్ర వాహనాన్ని ఆపి నరేష్ అక్కడే ఉండగా, రామకృష్ణ రోడ్డుకు అవతలి వైపున టీ తాగేందుకు వెళ్లాడు. అదే మార్గంలో పుంగనూరు నుంచి మదనపల్లి వైపు వస్తున్న బొలెరో వాహనం ద్విచక్ర వాహనంతో పాటు నరేష్‌ను ఢీకొంది. ప్రమాదంలో ఎగిరి కింద పడ్డ నరేష్ తలకు తీవ్ర గాయమై అధిక రక్తస్రావంతో అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాడు. గమనించిన స్థానికులు వెంటనే మదనపల్లి తాలూకా పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కళా వెంకటరమణ తెలిపారు.

బండరాయి మీద పడి కూలీ మృతి





బండరాయి కింద ఇరుక్కుపోయిన గౌనిపల్లె మల్లయ్య మృతదేహం

రాయచోటి టౌన్/చిన్నమండెం : రాయచోటి రూరల్ పరిధిలోని గొర్లమొదివీడు గ్రామానికి చెందిన గౌనిపల్లె మల్లయ్య (55) అనే వ్యక్తి బండరాళ్లను కొట్టే క్రమంలో పెద్ద బండరాయి దొర్లి శరీరంపై పడి అక్కడికక్కడే మృతి చెందాడు. బాధితుడి బంధువులు, పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మల్లయ్య బండరాళ్లు కొట్టి (పునాది నిర్మాణానికి ఉపయోగించే రాళ్లు) జీవనం సాగించేవాడు. ఈ క్రమంలో ఆయన సోమవారం రోజులాగే బండరాళ్లు కొట్టేందుకు సమీపంలోని గుట్టపైకి ఎక్కాడు. ఈ క్రమంలో బండరాయి కింది భాగాన మట్టిని తవ్వుతుండగా పెద్ద రాయి కింద గొయ్యి ఏర్పడింది. దీంతో ఆ రాయి ఒక్కసారిగా ఒరిగి ఆయనపై పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. వీరిలో ఇద్దరి కుమార్తెలకు వివాహం చేయగా మరో అమ్మాయికి వివాహ నిశ్చితార్థం జరిగింది. అక్టోబర్ 11వ తేదీన వివాహం చేయాల్సి ఉందని బాధితులు రోదిస్తున్నారు. అర్బన్ సీఐ చంద్రశేఖర్ సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు.

ఎర్రచ్రందనం దుంగలు స్వాధీనం

వేంపల్లె : మండలంలోని అలిరెడ్డిపల్లె ఫారెస్ట్ సమీపంలో అక్రమంగా తరలించేందుకు సిద్ధంగా ఉంచిన 13 ఎర్రచ్రందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు వేంపల్లె ఫారెస్ట్ రేంజర్ బాలసుబ్రమణ్యం తెలిపారు. సోమవారం అందిన సమాచారం మేరకు అలిరెడ్డిపల్లె ఫారెస్ట్ సమీపంలో తమ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో 13 ఎర్రచ్రందనం దుంగలు మాత్రమే దొరికాయన్నారు. నిందితుల కోసం గాలిస్తున్నట్లు రేంజర్ తెలిపారు. అటవీ ప్రాంతాల్లో ఎర్రచందనం తరలిస్తే సమాచారం అందించాలన్నారు.

పోస్టింగ్ ఒక చోట.. విధులు మరో చోట

డీఈఓ ఆదేశాలు బేఖాతర్

పెద్దతిప్పసముద్రం : మండలంలోని మల్లెల ప్రాథమికోన్నత పాఠశాలలో పని చేస్తున్న సుధాకర్ అనే ఉపాధ్యాయుడికి ఇదే మండలంలోని కందుకూరు జెడ్పీ హైస్కూల్‌లో సోషియల్ టీచర్‌గా డీఈఓ 15 రోజుల క్రితం పోస్టింగ్ ఇచ్చారు. అయితే సదరు టీచర్ డీఈఓ ఆదేశాలను బేఖాతర్ చేస్తూ అనారోగ్య సమస్యను సాకు చూపుతూ మల్లెలలోనే కొనసాగుతున్నారు. అనారోగ్య సమస్య ఉంటే సెలవులో వెళ్లవచ్చు కదా.. కందుకూరులో కాకుండా మల్లెలలో పని చేసేందుకు అనారోగ్య సమస్యలు ఎందుకు ఉండవు.. అని పలువురు ప్రశ్నిస్తున్నారు మల్లెలలో 76 మంది పిల్లలకు గాను ఐదుగురు టీచర్లు ఉండగా కందుకూరులో 280 మంది పిల్లలకు 14 మంది మాత్రమే టీచర్లు ఉన్నారు. హైస్కూల్‌కు ఇద్దరు చొప్పున సోషియల్ టీచర్లు ఉండగా ఇక్కడ ఒక్కరు మాత్రమే పని చేస్తుండగా మరో టీచర్ నియామకం అయినా సోషియల్‌ను హిందీ టీచర్ బోధించాల్సిన దుస్థితి నెలకొంది. కందుకూరు హైస్కూల్‌కు నియమితులై మల్లెలలో పని చేస్తున్న టీచర్ సుధాకర్‌ను కందుకూరు హైస్కూల్‌లోనే పని చేసేలా చొరవ చూపాలని, ప్రధానంగా పదవ తరగతి పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా మండలంలో మొత్తం 69 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా 3,280 మంది పిల్లలకు గాను 252 మంది టీచర్లు పని చేస్తున్నారు. అయితే దూర ప్రాంతాల నుంచి ఇక్కడకు వచ్చి పని చేసే చాలా మంది టీచర్లు సమయ పాలన పాటించడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి పరిస్థితిని చక్కదిద్దాల్సిన అవసరం ఉందని పలువురు సూచిస్తున్నారు.

బి.కొత్తకోటలో ఇసుక రీచ్ ఏర్పాటు చేయాలి

సబ్ కలెక్టరేట్ ఎదుట కార్మికుల నిరసన



సబ్ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న భవన నిర్మాణ కార్మికులు

మదనపల్లె : బి.కొత్తకోట మండలంలో ఇసుక లేక పనులు ఆగిపోయి భవన నిర్మాణ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, ఇసుక రీచ్ ఏర్పాటు చేసి ఆదుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు గాలి చంద్ర, సలీం బాషా, తాపీ మేస్త్రీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆదినారాయణ, రామాంజులు డిమాండ్ చేశారు. సోమవారం మదనపల్లి సబ్ కలెక్టరేట్ ఎదుట భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇసుక ఉచితం అంటూ రాజంపేట నియోజకవర్గంలో ఇసుక రీచ్ ఏర్పాటు చేసిందన్నారు. రాజంపేట నుంచి బి.కొత్తకోటకు ఇసుక తెచ్చుకోవడానికి దాదాపు 150 కిలో మీటర్ల దూరం ఉండడంతో టిప్పర్ ఇసుకకు 30వేల రూపాయలు రవాణా చార్జీలకు తీసుకుంటున్నారన్నారు. దీంతో బి.కొత్తకోట మండలంలో నిర్మాణ పనులు లేక ఆ రంగం మీద ఆధారపడి జీవిస్తున్న కార్మికులు ఉపాధి కోల్పోయి అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి బి.కొత్తకోట మండలంలో ఇసుక రీచ్ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి, ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల, తాపీ మేస్త్రీ వర్కర్స్ యూనియన్ నాయకులు పాపన్న, శంకర్ ప్రభాకర్, రమణ, రెడ్డప్ప, రెడ్డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.